

# జై భీమ్


తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా







సంపుటి - 07 | సంచిక 13 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 14, డిసెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్

## ఉద్యమాల స్ఫూర్తికి.. ఊతమెక్కడ?

ఉద్యమాలను దారి మళ్ళించే కుట్రలు పన్నుతున్నది ఎవరు

ప్రభుత్వాలను ప్రశ్నిస్తే నేరగాళ్ల కింద జమ కడుతున్నారు

సమస్యలపై పోరాటం చేయడం అనేది తగ్గిపోతుంది

పోరాడాల్సిన ఉద్యమకారులు సన్నగిల్లుతున్నారు

రాజకీయ పార్టీలు ఉద్యమకారులను పగబడుతున్నారు

సమస్యలపై పోరాడుతున్నదే పేదోళ్లు వాళ్లపైనే అక్రమ కేసులు

ఒక్క రాజకీయ నాయకునికైనా ఉద్యమ పోరాట స్ఫూర్తి ఉందా

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ప్రబలిపోతున్నాయి

నిజాయితీ కన్నా అవినీతిని.... న్యాయం కన్నా అక్రమాలను పెంచి పోషిస్తున్నారు

నిక్కర్ బ్యాచ్చీలు ప్యాంట్ల బ్యాచ్చీలుగా అభివృద్ధి చెందుతున్నాయి

దేశభక్తి పేరుమీద దేశాన్ని దోచుకుంటున్నది ఎవరు

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అనే సూక్తికి భిన్నంగా పోరాడుతున్న వాళ్లను అణిచివేయడమే ప్రభుత్వాలు ఆనవాయితీగా పెట్టుకున్నాయని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు.సోమరిపోతు ప్రభుత్వాలకు చెందిన రాజకీయా నాయకుల నుండి ప్రజలను రక్షించడానికి ఉద్యమాలు ఒక్కటే మార్గంగా పెట్టుకున్న సందర్భాలు లక్షలాది కలవన్నారు.ప్రభుత్వాలు ప్రజలకు సరైన రీతిలో పనిచేయనప్పుడు కార్మికులు మొదలుకొని సాధారణ ప్రజలు మాత్రమే వాళ్ళ హక్కుల కోసం ఉద్యమాలు చేపడుతున్నారని అలాంటి నిజాయితీ కలిగిన ఉద్యమాలకు అధికారుల మద్దతు నాయకుల మద్దతు ప్రభుత్వాల మద్దతు ఏమాత్రం లభించడం లేదని పైగా రెండు ప్రధాన శాఖల ప్రభుత్వ అధికారులు ప్రభుత్వాలకు రక్షణ కవచంలా నిలుస్తూ ఉద్యమాలను పూర్తిస్థాయిలో అణిచివేసే చర్యలను చేపడుతున్నారన్నారు.ఒకవైపు రాజకీయ నాయకులు అందరూ ఉద్యమాలకెళ్లే పుట్టుకొచ్చినారని ప్రచారం చేసుకుంటున్నప్పుడు అధికార పదవులు దక్కగానే వారు నమ్మిన ఉద్యమాలను ఎందుకు అణచివేస్తున్నారని ప్రశ్నించారు.సాధారణ ప్రజలకు ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతున్న సందర్భాల్లో ప్రతిపక్ష రాజకీయ నాయకులు ప్రజల తరఫున ఉద్యమాలు

- మిగతా 2లో..

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్

హైదరాబాద్ నగరానికి వచ్చిన అఖిలేశ్ యాదవ్

జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో భేటీ

అమలు చేస్తున్న పథకాల గురించి వివరించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ నగర పర్యటనలో ఉన్న అఖిలేశ్ యాదవ్, జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు జాతీయ రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అఖిలేశ్ యాదవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో దారుణం..

పదేళ్ల బాలుడిని రోడ్డుకేసి కొట్టి చంపిన సవతి తండ్రి

పొరుగింటి పిల్లలతో గొడవ పడుతున్నాడనే కోపంతో ఘాతుకం

బాలుడి తలను రోడ్డుకేసి కొట్టడంతో తీవ్ర గాయాలు

గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలుడి మృతి

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

4




## సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లేవారికి గుడ్ న్యూస్..

ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే

5



## బలవంతపు వసూళ్లు చేస్తే జైలే..

ట్రాన్స్‌జెండర్లకు సీపీ సజ్జనార్ వార్నింగ్

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ

అమీర్‌పేటలో సుమారు 250 మందితో పోలీసుల సమావేశం

వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు

ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని గౌరవంగా బతకాలని సూచన

2



## ఓటేయడానికి వస్తూ మృత్యు ఒడిలోనికి..

అయినవోలు మండలం నందనం గ్రామానికి చెందిన యువకులు

2

గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు

శోకసంద్రంలో మునిగిపోయిన యువకుల కుటుంబాలు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# నందవనంగా గ్రామాన్ని తీర్చిదిద్దుతా బరిగెల ఏలీయా

**ఐనవోలు(జై భీమ్ న్యూస్)**



గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నందవనంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి బరిగెల ఏలీయా అన్నారు. గ్రామ సమస్యలపై పూర్తి అవగాహనతో ప్రజల మధ్య ఉండి సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన దృష్టి ఉన్న తనకు 25 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, విద్య వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. గతంలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలకు సంబంధించి బీసీ వర్గాలతో పాటు ఎస్సీ కమ్యూనిటీకి కూడా సమానంగా పట్టాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ఎవరికి అన్యాయం జరగకుండా పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నూతన శివాలయాన్ని తన సొంత నిధులతో నిర్మిస్తానని బరిగెల ఏలీయా తెలిపారు. గ్రామాభివృద్ధి భౌతికంగా మాత్రమే కాకుండా సాంస్కృతికంగా కూడా జరగాలనేదే తన ఆకాంక్ష అన్నారు. గ్రామంలో ఎదురయ్యే సమస్యలను సత్వరమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు నిరంతరం పోరాటం చేస్తానని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని సమన్వయంతో పనిచేస్తానని చెప్పారు. ప్రజల నమ్మకమే తన బలమని, ఆ నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని బరిగెల ఏలీయా స్పష్టం చేస్తూ, అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్, 13 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ అప్పగించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన సుదర్శన్ రెడ్డి, రవీంద్రచారి, యాదగిరి, కృష్ణమూర్తి, అజిదుద్దీన్, ఉప్పలయ్య, సారంగపాణి, రాజేశ్వరి శుక్రవారం రాత్రి పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని, విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు బాధ్యతాయుత దృక్పథం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.

# బలవంతపు వసూళ్లు చేస్తే జైలే..

**ట్రాన్స్‌జెండర్లకు సీపీ సజ్జనార్ వార్నింగ్**
**చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ**
**అమీర్‌పేటలో సుమారు 250 మందితో పోలీసుల సమావేశం**
**వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు**
**ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని గౌరవంగా బతకాలని సూచన**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



శుభకార్యాలు, ఇతర వేడుకల వద్ద బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జైలుకు పంపిస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లను హెచ్చరించారు. ఇటీవల కాలంలో వీరిపై ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఈ మేరకు అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సీపీ సజ్జనార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహాలు, ఇతర కార్యక్రమాల్లో గుంపులుగా వెళ్లి ప్రజలను ఇబ్బంది పెట్టడం, పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం వంటి చర్యలను మానుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు పెరిగిపోయాయని, ఇది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీఐడీ, మహిళా భద్రతా విభాగం అదనపు ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారం కోసం 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమకు ఎలాంటి సమస్య ఎదురైనా, వేధింపులకు గురైనా తక్షణమే ఈ విభాగాన్ని సంప్రదించవచ్చని ఆమె సూచించారు. వారి సమస్యల పరిష్కారానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చారు సిన్హా హామీ ఇచ్చారు.

# ఉద్యమాల "స్ఫూర్తికి" ఊతమెక్కడ

మొదటి పేజీ తరువాయి

చేయడం, పోరాటం చేయడమనేది సర్వసాధారణమని అలాంటి సందర్భంలో సమస్యలపై జరుగుతున్న ఉద్యమాలకు రాజకీయ పార్టీల రంగుల పులిమి ఉద్యమాలు చేస్తున్న పోరాటాలు చేస్తున్న రాజకీయ నాయకుల పార్టీల వల్ల పార్టీల పేర్ల వల్ల ఉద్యమాలు చేస్తున్న నాయకుల వల్ల ప్రజలకు కల్పించబడాల్సిన ఆర్థిక హక్కులను కల్పించడంలో ప్రభుత్వాలు వ్యతిరేక నిర్ణయాలతో పరిపాలిస్తున్నారు. దానికి తోడుగా ఉద్యమాల స్ఫూర్తి కూడా రాజకీయ పార్టీలకు అండగా రాజకీయ పార్టీలకు తొత్తుగా రాజకీయ పార్టీలకు స్వార్థంగా మారిపోతుండడంతో ప్రభుత్వ యంత్రాంగాలకు ఇన్ఫార్మర్ వ్యవస్థల రూపంలో ఉద్యమస్ఫూర్తిని అణిచివేస్తున్నందున నేడు జరుగుతున్న ఉద్యమాలకు రవ్వంతైన ఊతమిచ్చే నాయకులు కరువయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం రూపు దాల్చడం అనేది ఉద్యమస్ఫూర్తికి ఆదర్శంగా లభించిన వరంగా భావించాల్సి వస్తున్న సందర్భాల్లో సాధించుకున్న తెలంగాణలో సాధించుకోవాల్సిన హక్కుల కోసం మరెన్నో ఉద్యమ పోరాటాలు స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగుతున్నాయని వాటన్నిటిని అణిచివేయడంలో పాలకులు సఫలీకృతం అవుతున్నారన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల పేర్ల మీద ప్రభుత్వ నాయకుల దగ్గర ప్రతిపక్ష నాయకుల దగ్గర ఫోటోలకు ఫోజులు ఇవ్వడం ధర్నాల పేర్ల మీద మీడియాను వాడుకోవడం మినహాయిస్తే హక్కుల సాధన కోసం ఆర్థికంగా నష్టపోయి ఉద్యమాలు చేసింది ఎవరు అనేది తెలంగాణ చరిత్రలో ఎక్కడా లిఖించబడడం లేదన్నారు. చిన్న స్థాయి ఉద్యమాలకే ఇంత గాబర పడితే రాష్ట్రస్థాయి ఏర్పాట్ల కోసం ఉద్యమాలు చేసిన కేసీఆర్ లాంటి నాయకుడు ఏమనుకోవాలన్నారు. విద్యార్థుల బలిదానాలు తెలంగాణ ప్రజల త్యాగాలతో మారుమోగిన ఉద్యమ పోరాటాలతో అప్పటి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును లాంచనంగా ఏర్పాటు చేసినప్పటికి రాష్ట్రం ఏర్పడడానికి ముందున్న సమస్యల సారూప్యత నేటికి కొరతగానే ఉంటూ పరిష్కార మార్గానికి నోచుకోలేకపోతుందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో జరిగిన ఉద్యమ స్ఫూర్తి రాష్ట్ర ఏర్పడ్డాక కొరబడిందని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీకగా కొనసాగాల్సిన ఉద్యమాలు రాజకీయ పార్టీల స్వార్థ ప్రయోజనాలకు అమ్ముడుపోతున్నాయని గుర్తు చేశారు. గ్రామస్థాయి నుండి మొదలుకొని పట్టణ స్థాయి వరకు ప్రతి ఉద్యమంలో నిస్వార్థానికి బదులుగా స్వార్థాలు పెరిగిపోతున్నాయని చిన్న స్థాయి గ్రామాల్లోని కుటిలమైన రాజకీయ బుద్ధి కలిగిన స్వార్థ ఉద్యమాలు పెద్ద స్థాయిలో తయారవుతుండగా పట్టణాలలో నిస్వార్థ ఉద్యమాలు కొనసాగేది ఎలా అంటూ ఉద్యమస్ఫూర్తిపై విభిన్నమైన భిన్నభిప్రాయాలను లేవనెత్తారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడితే సంఘవిద్రోక శక్తులనే ముద్రలు వేస్తున్నారని అన్నారు. పేద వాళ్లకు అండగా

నిలిచినా, పేదవాళ్ల సమస్యల పరిరక్షణ కోసం పోరాటాలు చేస్తున్న సందర్భాలను రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు ఏమాత్రం జీర్ణించుకోవడంలేదని అవన్నీ ఆయా శాఖల అధికారులకు నచ్చడం లేదని తెలుపుతూ అసలుకైతే పేదవాళ్ల సమస్యల పట్ల సుదీర్ఘమైన విచారణతో శాశ్వతమైన పరిష్కార మార్గాలను ఏర్పరచాల్సింది ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు అయినప్పటికీ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న అసాంఘిక శక్తుల వైపే రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు ఎక్కువగా మొగ్గ చూపుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు ప్రజలను సోమరిపోతులను తయారు చేస్తున్న ప్రభుత్వాలు ప్రజలను ఆర్థిక ఇబ్బందుల్లో నెట్టేసే రాజకీయ నాయకులు ఆస్తుల సంపాదనలో పడిపోతున్నారు అన్నారు. ప్రతి రాజకీయ నాయకుని వద్ద పదవి విరమణ పొందిన ముసలి వయస్సు కలిగిన వ్యక్తులే రాజకీయ శక్తులుగా తయారై నాయకుల నిజాయితీని మంట కలుపుతున్నారని ముసలి రాజకీయాలతో ప్రజలు విసిగిపోయి రాజకీయ నాయకులపై వ్యతిరేకతను పెంచుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించారు. రాజకీయ నాయకులను ముంచనీకే అసాంఘిక శక్తుల ప్రయత్నాలు సాగుతున్నాయని పగటివేలలో చీకటి సెటిల్మెంట్లకు వ్యూహాలను పన్నుతూ అధికారం అనే అహంకారంతో సాధారణ ప్రజలపై రెచ్చిపోతున్నారని గుర్తుకు చేశారు. ప్రతి రాజకీయ నాయకుల చుట్టూ 70 సంవత్సరాలు పైబడిన ప్రభుత్వ రిటైర్డ్ ఆచార్యులు, అధికారులే, రాజకీయాలను ముష్టి పట్టిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో రాజకీయ పార్టీల బలబలాలు బయటపడుతున్నాయని దేశవ్యాప్తంగా బ్యాలెట్ ఎన్నికలు జరిగితే దేశాన్ని పాలిస్తున్న ప్రధాన పార్టీల బండారం బయటపడుతుందని సర్పంచ్ ఎన్నికల వేళ ఒక్క దెబ్బతో తేలిపోతుందన్నారు. రాజకీయ నిర్మాణంలో జరుగుతున్న కృరమైన రూపురేఖల మార్పులకు ప్రజల్లో మాత్రం చైతన్యం రావడం లేదన్నారు. ప్రజల్లో చైతన్యం రాకపోవడానికి ప్రధాన కారణం ఉద్యమ స్ఫూర్తి తగ్గిపోవడమే అన్నారు. దేశం దరిద్రంలోనికి నెట్టివేయబడడానికి ప్రధాన కారణాలు కూడా రాజకీయ నాయకులు అసాంఘిక శక్తులను తయారుచేసి సమాజంపై వదిలి వేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యమాలకు స్థాపికులుగా నిలిచిన ప్రధాన ఉద్యమకారుల స్ఫూర్తి నేడు కొరవడి కుంటుబడిపోవడంతో ప్రజలను కరువులోనికి నెట్టివేయ బడుతున్నారని అన్నారు. ఉద్యమాలతో సాధించబడిన హక్కులన్నీ రాజకీయ పార్టీలు నాశనం చేస్తూ నామరూపం లేకుండా చేస్తు న్నాయన్నారు. ప్రజల బతుకులపై పట్టింపు లేని ప్రభుత్వాలను చూస్తుంటే వాళ్లకు అధికార మోజు తగ్గడం లేదన్నారు. ఉద్యమస్ఫూర్తికి ఊతం లభిస్తేనే ప్రభుత్వాలు సరైన రీతిలో పనిచేయగలవని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి కోసం పోరాడితే ఆత్మగౌరవం దెబ్బతింటుందంటూ మేధావులను రాజకీయ నాయకులను ముఖ్యంగా జర్నలిస్టులను నిలదీశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రధాన రాజకీయ పరిపాలనలో భాగంగా అదికార పార్టీలకు సంబంధించిన నాయకులు ఎన్ని దుర్మార్గపు పనులకు పాల్పడిన ప్రభుత్వ అధికారులు గానీ పోలీస్ శాఖలు గాని కనీస చర్యలు చేపట్టకుండా వదిలేస్తున్నారని దానివల్ల సమాజంలో దినదినానికి అసాంఘిక శక్తుల ఆగడాలు పెరిగిపోతున్నాయన్నారు. ఉద్యమాలను ఉద్యమ స్ఫూర్తిని శాసిస్తున్నది మట్టుకు ముమ్మాటికి రాజకీయ పార్టీలేనని వాటి నుండి ఉద్యమస్ఫూర్తికి విముక్తి లభించాలన్నారు. కరువు కాలంలో నిర్వహించబడుతున్న సర్పంచ్ ఎన్నికలపై రాష్ట్ర వ్యాప్తంగా భిన్నభిప్రాయాలు ఏర్పడుతున్నప్పటికిని ఒక రకంగా చెప్పాలంటే బ్యాలెట్ ఎన్నికలు ప్రభుత్వాల వ్యతిరేకతను బయటపెట్టాయి అన్నట్టుగా సాగుతున్నాయని ఇలాంటి చైతన్యవంతమైన ఉద్యమ స్ఫూర్తి రాజకీయాలను బలంగా శాసించగలదని విశ్వసించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు జరగబోతున్న రెండో దఫా సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు వాళ్ల జీవితాలను వాళ్లే బాగుపరచుకునే విధంగా ఉద్యమ స్ఫూర్తిని కనపరుస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజల వినియోగించుకుంటున్న ఓటు హక్కును ఏ అధికారి దుర్వినియోగపరచకూడదని హెచ్చరించారు. గ్రామస్థాయి రాజకీయ పాలనలు గాడిన పడితేనే ప్రభుత్వాలకు భయం పడుతుందని గుర్తు చేశారు.

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

**3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక**
**దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ**
**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**
**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**హైదరాబాద్,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవృాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# అంధ క్రికెటర్ దీపిక వినతి

**అమరావతి,డిసెంబర్13(ఆర్ఎన్ఎ):**

అంధ క్రికెటర్ దీపిక కోరిందే తడవు ఆ గ్రామానికి రోడ్డు మంజూరయ్యింది. డిప్యూటీ సిఎంను అడిగిందే తడవుగా ఆమన వెంటనే రోడ్డును మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు.

# ఓటేయడానికి వస్తూ మృత్యు ఒడిలోనికి

**అయినవోలు మండలం నందనం గామానికి చెందిన యువకులు**
**గుర్తుతెలియని వాహనం డీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు**
**శోకసంద్రంలో మునిగిపోయిన యువకుల కుటుంబాలు**

**ఐనవోలు (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత ఎన్నికలు జరుగుతుండగా రాంనగర్ గ్రామానికి చెందిన బుర్ర కళ్యాణ్ 25 సంవత్సరాలు, బుర్ర నవీన్ 26 సంవత్సరాలు యువకులు ఓటు వేయడం కోసం హైదరాబాదు నుండి ప్రయాణమై హనుమకొండ జిల్లాలోని అయినవోలు మండలం రాంనగర్ గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో పెను ప్రమాదం సంభవించింది. స్టేషన్ఘన్పూర్ మండలం లోని రాఘవపూర్ వద్ద జాతీయ రహదారిపై యువకులను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఓటేయడానికి వస్తున్న యువకులు అకాల మరణం పొందడం కుటుంబ సభ్యులు తీవ్రమైన శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రస్తుతం యువకుల శవాలను పోస్టుమార్టం నివేదిక కొరకు జనగామ ఏరియా హాస్పిటల్ తరలించారు. సంఘటన జరిగిన విధానంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# డయాబెటిక్ రోగులకు గొప్ప శుభవార్త

**భారత్‌లోకి వచ్చేసిన బరువు తగ్గించే ఒజెంపిక్ ఇంజెక్షన్.. నెల రోజుల డోసు ప్రారంభ ధర ఎంతంటే..!**

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ప్రపంచవ్యాప్తంగా పాప్యులర్ అయిన ఒజెంపిక్ ఇంజెక్షన్ భారత్‌లో విడుదల.టైప్ 2 డయాబెటిస్ నియంత్రణకు అధికారికంగా అనుమతి బరువు తగ్గడానికి కూడా ఈ ఔషధాన్ని విస్త ృతంగా వినియోగిస్తున్న వైనం నెల రోజుల డోసు ప్రారంభ ధర రూ. 8,800గా నిర?యం గుండె, కిడ్నీ సమస్యల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందన్న సంస్థ ప్రపంచవ్యాప్తంగా బరువు తగ్గించే ఔషధంగా సంచలనం స ృష్టించిన 'ఒజెంపిక్' (ఓజీంపిక్) ఇంజెక్షన్ ఇప్పుడు భారత్‌లోనూ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ ఫార్మా సంస్థ నోవో నార్డిస్క్ ఈరోజు ఈ ఔషధాన్ని దేశీయ మార్కెట్‌లో విడుదల చేసింది. టైప్ 2 మధుమేహం నియంత్రణ కోసం అధికారికంగా అనుమతి పొందిన ఈ డ్రగ్‌కు, బరువు తగ్గించే గుణం ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ నెలకొంది. దీని నెల రోజుల డోసు ప్రారంభ ధర రూ. 8,800గా ఉంది.ఒజెంపిక్ (సెమాగ్లుటైడ్) అనేది వారానికి ఒకసారి తీసుకునే ఇంజెక్షన్. ఇది 0.251ఎంజి, 0.51ఎంజి, 11ఎంజి డోసుల్లో లభిస్తుంది. నొప్పి లేకుండా సులభంగా ఇంజెక్ట్ చేసుకునేందుకు వీలుగా 'నోవోఫైన్ నీడిల్స్' అనే ప్రీ-ఫిల్డ్ పెన్ రూపంలో దీన్ని అందిస్తున్నారు. ప్రారంభ డోస్ అయిన 0.25%ఎమ్జ్% పెన్ ధర రూ. 8,800 కాగా, 0.51ఎంజి ధర రూ. 10,170, 1ఎంజి ధర రూ. 11,175గా కంపెనీ నిర?యించింది. ప్రతి పెన్‌లో నాలుగు వారాలకు సరిపడా డోసులు ఉంటాయి. ఈ సందర్భంగా నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా మాట్లాడుతూ... "ఒజెంపిక్‌ను భారత్‌కు తీసుకురావడం ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైన క్లినికల్ ఫలితాలతో వస్తున్న ఈ ఔషధం భారతీయ వైద్యులకు ఒక సమర్థవంతమైన చికిత్సా మార్గాన్ని అందిస్తుంది. సులభంగా వాడే పెన్ ద్వారా మెరుగైన గ్లూకోజ్ నియంత్రణ, బరువు నియంత్రణ, గుండె, కిడ్నీలకు దీర్ఘకాలిక రక్షణ అందించడమే మా లక్ష్యం" అని వివరించారు.




# హసన్‌పర్తిలో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**నేడే రెండో విడత పోలింగ్ - ఐదు మండలాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్**

**హన్మకొండ, డిసెంబర్ 13, 2025 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, మండల పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలు, పోలింగ్ కేంద్రాల సంఖ్య, పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), ఇతర పోలింగ్ అధికారులు (ఓపీఓలు) హాజరు స్థితిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ నిర్వహణ, రూట్ల వారీగా వాహనాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లపై ఎంపీడీఓ సుమన వాణి, మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ పేపర్లు సక్రమంగా ఉన్నాయా లేదా తనిఖీ చేశారా అని ప్రశ్నించడంతో పాటు, రిజర్వ్‌లో ఉన్న పోలింగ్ సిబ్బందితో కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, రెండో విడతలో హనుమకొండ జిల్లాలోని హసన్‌పర్తి, ధర్మసాగర్, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఆదివారం పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. ఈ ఐదు మండలాల్లో మొత్తం 73 గ్రామపంచాయతీలు, 694 వార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. రెండో విడత మండలాల్లో ఐదు గ్రామపంచాయతీల్లో సర్పంచ్, వార్డు, ఉపసర్పంచ్ స్థానాలు అన్నీ ఏకగ్రీవమయ్యాయని, మరో గ్రామపంచాయతీలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైందని తెలిపారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో 67 సర్పంచ్ స్థానాలకు, 574 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. పెద్ద గ్రామపంచాయతీల్లో ఓట్ల లెక్కింపులో ఆలస్యం జరగకుండా అదనంగా కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రెండు వేల మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రతి గ్రామపంచాయతీలో మూడు కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు చేపడతామని వెల్లడించారు. ధర్మసాగర్, నాగారం వంటి పెద్ద గ్రామాల్లో కౌంటింగ్ వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ధర్మసాగర్‌లో ఏడు కౌంటింగ్ టేబుల్స్‌తో లెక్కింపు ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడో విడత ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని, ఏకగ్రీవ గ్రామపంచాయతీలతో పాటు మొదటి విడత ఎన్నికలు పూర్తయిన మండలాల్లో కూడా కోడ్ అమల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలకు అనుమతి లేదన్నారు. రెండో విడత ఎన్నికల్లో ఐదు మండలాల్లో 18 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మొదటి విడతలో ఒక వార్డు తర్వాత మరో వార్డు కౌంటింగ్ చేయడం వల్ల కొంత ఆలస్యం జరిగిందని, ఈసారి కౌంటింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా ద ృష్టి సారించామని చెప్పారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే పూర్తి స్థాయి శిక్షణ పొందారని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఎన్నికలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

**నేడే రెండో విడత పోలింగ్..**

జిల్లాలో రెండో విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, హసన్‌పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామగ్రితో ఆయా పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్లారని తెలిపారు. రెండో విడతలో ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**రెండో విడత ఎన్నికల ముఖ్య వివరాలు..**

హనుమకొండ జిల్లాలో రెండో విడతలో ఈ నెల 14వ తేదీన ఐదు మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ మండలాల్లో మొత్తం ఓటర్లు 1,28,315 మంది ఉండగా, ఇందులో పురుషులు 62,692, మహిళలు 65,621, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఐదు మండలాల్లో మొత్తం గ్రామపంచాయతీలు 73, వార్డులు 694 ఉన్నాయి. రెండో విడతలో ఏకగ్రీవ గ్రామపంచాయతీలు 5 కాగా, ఒక గ్రామపంచాయతీలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. ఎన్నికలు జరిగే గ్రామపంచాయతీలు 67 కాగా, పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు 248, వార్డు సభ్యుల అభ్యర్థులు 1,442 మంది ఉన్నారు. మొత్తం వార్డుల్లో ఏకగ్రీవమైనవి 120 కాగా, పోలింగ్ జరిగే వార్డులు 574 ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం పోలింగ్ కేంద్రాలు 658, ప్రిసైడింగ్ అధికారులు 658, ఓపీఓలు 961 (మొత్తం 1,619 మంది పోలింగ్ అధికారులు) ఉండగా, 23 మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

**వరంగల్ జిల్లా, 13 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు%-%2025లో భాగంగా రెండో విడతలో ఆదివారం జరగనున్న ఎన్నికలను ఎలాంటి అవాంతరాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎన్నికల సిబ్బందికి ఆదేశించారు. శనివారం ఆమె గీసుకొండ మండలంలోని గీసుగొండ జెడ్పిహెచ్ఎస్, సంగెం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్, దుగ్గొండి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలు, నల్లబెల్లి మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రతి కౌంటర్‌ను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడి, వారికి అందజేసే ఎన్నికల సామగ్రిని చెక్‌లిస్ట్ ప్రకారం తప్పనిసరిగా పూర్తిగా తనిఖీ చేసుకోవాలని





సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన వసతులను కూడా కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు అందజేసే సామగ్రిని చెక్‌లిస్ట్ ప్రకారం జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, అవసరమైన అదనపు సామగ్రి ఆర్.ఓ, జోనల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫారం%-%9 ప్రకారం బ్యాలెట్ బాక్సులను తప్పనిసరిగా పరిశీలించాలని, పోలింగ్ మరియు కౌంటింగ్ ప్రక్రియ పూర్తైన అనంతరం ఉపయోగించిన సామగ్రిని సక్రమంగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సిబ్బందికి ఏవైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణా కేంద్రాల ద్వారా నివృత్తి చేసుకుని ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రాం రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారా యూత్ ఆసియన్ గేమ్స్‌లో జయబేరి మోగించిన తెలంగాణ

**పారాఅథ్లెటిక్స్, శ్రీనికేష్, అకీర, విజయ దీపికాకు అభినందనలు తెలియజేసిన పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు సింగరపు బాబు,కార్యదర్శులు గాడిపల్లి ప్రశాంత్**



బానోతు అకిరా నందన్



విజయ దీపికా


శ్రీనికేష్ కిరణ్

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రం నుంచి పారా యూత్ ఆసియన్ గేమ్స్ కి నలుగురు పారా అథ్లెట్లు భారత దేశానికి ప్రతినిత్యం వహించారు , తెలంగాణకి చెందిన పారా ముగ్గురు పారా అథ్లెట్లు డిసెంబర్ 7 నుంచి 14 వరకు దుబాయ్ లో జరిగిన పారా యూత్ ఆసియన్ గేమ్స్ లో విజయభేరి మోగించారు అందులో బానోతు అకీర నందన్ 200మీ రన్ టి/38 కేటగిరి బంగారు పతకం సాధించగా , శ్రీనికేష్ కిరణ్ పారా స్విమ్మింగ్ లో 100 మీ ఫ్రీస్టైల్ లో, 100.మీ బ్రెస్టోక్ లో, 50 మీ. ఫ్రీస్టైల్ లో కూడా వరుసగా మూడు బ్రాంజ్ సాధించడం జరిగింది, అదే విధంగా విజయ దీపికా పారా టేబుల్ టెన్నిస్ లో బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగింది, తెలంగాణ నుంచి కేవలం 4 గురు అథ్లెట్లు ప్రాతినిధ్యం వహించి 5 మెడల్స్ సాధించడం చాలా గర్వకారణంగా ఉంది అని అసోసియేట్ జనరల్ సెక్రటరీ తెలిపారు, ప్రభుత్వం మా పారా క్రీడాకారులకు ఘన స్వాగతం పలకాలి అని తెలియజేశారు.ఈ పోటీల కోసం 99 మంది క్రీడాకారులతో 63 మంది టెక్నికల్ సపోర్ట్ టీమ్ తో భారత జట్టు పారా అథ్లెట్లు ప్రాతినిధ్యం వహించడం జరిగింది, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నుంచి ఇదే మొదటి సారి పారా యూత్ ఆసియన్ గేమ్స్ కి వెళ్ళి విజయభేరి మోగించిన పారా అథ్లెట్స్ ను పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులు స్. బాబు జి. ప్రశాంత్ గారు , ట్రెజర్ నూకరాజు గారు, సలహా దారుడు టీ. సంజీవయ్య, మరియు అసోసియేషన్ మెంబెర్స్ , పారా క్రీడా సంఘాలు, క్రీడా కారులు అభినందలు తెలిపారు.

# వ్యాధి నిరోధక టీకాల అమలును పరిశీలించిన డెమో ఈదురు అనిల్ కుమార్





**వరంగల్, డిసెంబర్ 13, 2025 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, వరంగల్ గారి ఆదేశాల మేరకు జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి (డెమో) ఈదురు అనిల్ కుమార్ శనివారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం - పోర్టు వరంగల్ పరిధిలోని విద్యానగర్ అంగన్వాడి సెంటర్‌లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల సెషన్‌ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన శిశువు నుంచి 16 సంవత్సరాల వయస్సు వరకు నిర్దేశిత కాలపట్టిక ప్రకారం బాలబాలికలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా అందించి, వారిని వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షించాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు అందించాల్సిన వ్యాధి నిరోధక టీకాలను సమయానుకూలంగా ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు వ్యాధి నిరోధక టీకాలపై సరైన అవగాహన కలిగి, తప్పనిసరిగా టీకాలు తీసుకోవడం ద్వారా వ్యాధులకు గురికాకుండా ఉండాలని ఆయన కోరారు. ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా విస్త ృత సేవలు అందిస్తున్నదని, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరవేసి, ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అందుబాటులో ఉండేలా సేవలందించాలని తెలిపారు. ప్రస్తుతం సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలను ప్రజలు పాటిస్తూ, జీవనశైలిలో అవసరమైన మార్పులు తీసుకువచ్చి ఆరోగ్య ప్రమాణాలను అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శ్రీలత, ఆశా కార్యకర్తలు స ృజన, సుస్మిత, అంగన్వాడీ టీచర్ సంధ్య, అంగన్వాడీ ఆయా శుక్రాణి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

**హైదరాబాద్,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రొద్దుటూరుకి చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్ లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడింది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు

**భారీ బందోబస్త్ నడుమ రెండవ విడత పంచాయతీ ఎన్నికలు**
**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, డిసెంబర్ 13, 2025 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిధిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ నెల 14వ తేదీన జరగనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతిభద్రతలు దెబ్బతినకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్.ఎస్., సీఆర్పీసీ సెక్షన్%-%163 (144 సెక్షన్) ప్రకారం ఐదుగురికి మించిన గుంపులుగా చేరడం నిషేధించబడిందని సీపీ వెల్లడించారు. ఈ నిషేధాజ్ఞలు ఈ నెల 13వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 14వ తేదీ రాత్రి 8 గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఉత్తర్వులను అతిక్రమించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్తు నిర్వహణకు మొత్తం 1894 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 3 డీసీపీలు, 5 అదనపు డీసీపీలు, ఏసీపీలు, 18 మంది ఇన్‌స్పెక్టర్లు, 32 మంది ఎస్‌ఐలు, 120 మంది ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 333 మంది కానిస్టేబుళ్లు, 1133 మంది హోంగార్డులు, 258 మంది ఇతర సిబ్బంది, డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజల్ విభాగానికి చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. ఎన్నికల సమయంలో అదనపు డీసీపీ స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా నియమించడంతో పాటు, రూట్ మొబైల్ టీంలు, షాడో పార్టీలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్‌ఐ, ఏఎస్‌ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, మొబైల్ పోలీస్ బృందాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తాయని చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించేలా ఎవరు అక్రమాలకు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించిన సీపీ, ఎలాంటి అనుమానాస్పద సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.




## చిర్ర సాత్విక్‌ను అభినందించిన ఆల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి




**హన్మకొండ, 13 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

ఇటీవల తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్%-2025-%26 పోటీలలో ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్, భీమారం బ్రాంచ్ విద్యార్థి చిర్ర సాత్విక్ గౌడ్ ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక్‌ను ప్రత్యేకంగా అభినందించిన డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తాయి. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈ విద్యా సంవత్సరంలో మా సంస్థల విద్యార్థులు వివిధ క్రీడల్లో వందల సంఖ్యలో పతకాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది" అని అన్నారు. అలాగే సాత్విక్ తల్లిదండ్రులు చిర్ర రాజు %-% శోభా దంపతులను ప్రశంసిస్తూ, "నేటి పోటీ ప్రపంచంలో చాలామంది చదువులకే పరిమితమవుతున్న పరిస్థితుల్లో, తమ కుమారుడిని క్రీడల వైపు ప్రోత్సహించిన ఈ తల్లిదండ్రులు నిజంగా అభినందనీయులు. వారి సహకారమే ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సాత్విక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సాధారణ పరిశీలకులు, కలెక్టర్ సమక్షంలో మూడవ విడత జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**వరంగల్, డిసెంబర్ 13, 2025 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలో మూడవ విడతగా జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది విధుల కేటాయింపును శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమక్షంలో జరిగింది. గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది నియామకంలో భాగంగా మూడవ విడతకు సంబంధించిన మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఈ సందర్భంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ అధికారులు (పీఓలు) మరియు సహాయక పోలింగ్ అధికారులు (ఓపీఓలు) విధులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. మూడవ విడత పోలింగ్ ఖానాపూర్, చెన్నారావుపేట్, నర్సంపేట్, నెక్కొండ మండలాల్లో నిర్వహించనున్న నేపథ్యంలో మొత్తం 1068 పీఓలు, 1309 ఓపీఓలు కలిపి 2377 మంది పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు కలెక్టర్ వివరించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు శ్రీమతి బాలమాయాదేవి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీపీఓ కల్పన, డీఈవో రంగయ్య నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి నిర్మలతో పాటు ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దారుణం..

**పదేళ్ల బాలుడిని రోడ్డుకేసి కొట్టి చంపిన సవతి తండ్రి**
**పొరుగింటి పిల్లలతో గొడవ పడుతున్నాడనే కోపంతో ఘాతుకం**
**బాలుడి తలను రోడ్డుకేసి కొట్టడంతో తీవ్ర గాయాలు**
**గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలుడి మృతి**
**నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**





**ములుగు, డిసెంబర్ 13, 2025 (జై భీమ్ న్యూస్)**

రెండో విడతలో భాగంగా ఆదివారం జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు%-%2025 నేపథ్యంలో శనివారం ఆయన ములుగు జిల్లాలోని పలు పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రతి కౌంటర్‌ను పరిశీలిస్తూ, ఎన్నికల సిబ్బందికి అందజేస్తున్న సామాగ్రి పంపిణీ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్, ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఏ చిన్న లోపం లేదా సందేహం ఉన్నా వెంటనే జోనల్, రూట్ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన అన్ని నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేస్తూ, ఏవైనా సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది తమకు అందజేసే సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, అదనపు సామాగ్రి రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఓ), జోనల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు. అవసరమైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఫామ్%-%9 ప్రకారం బ్యాలెట్ బాక్స్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తైన అనంతరం అందించిన సామాగ్రిని సక్రమంగా సీల్ చేసి నిర్దేశిత కేంద్రాల్లో డిపాజిట్ చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకునేందుకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ (ట్రైనింగ్) ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆ శిక్షణను పూర్తిగా వినియోగించుకుని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో రోడ్డు డివైడర్ పనుల పరిశీలన

**ప్రయాణికుల ఇబ్బందుల నివారణకు కాంగ్రెస్ చర్యలు**



**హసన్‌పర్తి, డిసెంబర్ 13, 2025 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి ప్రాంతంలో కొనసాగుతున్న రోడ్డు డివైడర్ పనులను శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ గుడి నుంచి యాదవ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు ప్రత్యక్షంగా గమనించారు. ముఖ్యంగా వాహనాల రాకపోకల్లో గందరగోళం, ప్రమాదాల ముప్పు అధికంగా ఉండటంతో ప్రజల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికుల సౌకర్యం, రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆ ప్రాంతంలో వెంటనే రోడ్డు డివైడర్ ఏర్పాటు చేయించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. డివైడర్ ఏర్పాటు వల్ల వాహనాల క్రమబద్ధమైన రాకపోకలు సాధ్యమవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, దేవస్థానం చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, మాజీ దేవస్థానం చైర్మన్ బలుసుకురి శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవాభావంతో పనిచేస్తుందని నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## చాంద్రాయణగుట్టలో దారుణం

**బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య**

**హైదరాబాద్,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మ ృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?





## కలుషితాహారం కేసులు కనిపించడం లేదా మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా? సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

# సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లేవారికి గుడ్ న్యూస్..

**ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే**
**సంక్రాంతి పండగ రద్దీని తగ్గించేందుకు ప్రత్యేక రైళ్లు**
**సికింద్రాబాద్-అనకాపల్లి, హైదరాబాద్-గోరఖ్‌పూర్ మార్గాల్లో సర్వీసులు**
**శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం కూడా ప్రత్యేక రైళ్లు**
**చర్లపల్లి నుంచి కొల్లాంకు జనవరిలో ప్రత్యేక సర్వీసులు**
**మచిలీపట్నం-అజ్మీర్ మధ్య కూడా స్పెషల్ ట్రైన్**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

సంక్రాంతి పండగ, శబరిమల యాత్రల సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా ఈ రైళ్లను ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండగ కోసం సికింద్రాబాద్-అనకాపల్లి (07041) మధ్య జనవరి 4, 11, 18 తేదీల్లో ప్రత్యేక రైలు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి-సికింద్రాబాద్ (07042) మధ్య జనవరి 5, 12, 19 తేదీల్లో ఈ సర్వీసు అందుబాటులో ఉంటుంది. అలాగే హైదరాబాద్-గోరఖ్‌పూర్ (07075) మధ్య జనవరి 9, 16, 23 తేదీల్లో, గోరఖ్‌పూర్-హైదరాబాద్ (07076) మధ్య జనవరి 11, 18, 25 తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. వీటితో పాటు మచిలీపట్నం-అజ్మీర్ (07274) మధ్య ఈ నెల 21న, అజ్మీర్-మచిలీపట్నం (07275) మధ్య ఈ నెల 28న కూడా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు.

**శబరిమల భక్తుల కోసం..**

శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో 07135/07136 నంబర్లతో ఈ రైళ్లు నడుస్తాయి. 07135 నంబర్ రైలు జనవరి 14, 21 తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07136 నంబర్ రైలు కొల్లాం నుంచి చర్లపల్లికి ప్రయాణిస్తుంది. ఈ రైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు అధికారులు వివరించారు.

# రోజా తీరుపై టిడిపి నగరి నేతల ఆగ్రహం

**ఫ్రస్టేషన్‌లో ఏదో మాట్లాడుతున్నారని విమర్శ**

**తిరుపతి,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఆగ్రహించెందారు. రోజా ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతోం దంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నిండ్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు. 'రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. రోజా ఎవరేంటో చూడకుండా మాట్లాడుతున్నారని వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పార్టీ మారిన వాళ్లం కాదని.. రోజానే 2004 నగరిలో, 2009లో చంద్రగిరిలో టీడీపీ నుంచి ఓటమి పాలై పార్టీ మారి తమ దయవల్ల నగరి ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. పుట్టుక గురించి రోజా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014 ముందు రోజా ఆర్థిక పరిస్థితి ఏమిటి..? ఇప్పుడు ఏంటని ప్రశ్నించారు.

# మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి కన్నుమూత

**గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి**

**అమరావతి,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యుడు కుసుమ కృష?మూర్తి (85) కన్నుమూశారు. గుండెపోటు కారణంగా ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ ఇవాళ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయన మ ృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. క ృష?మూర్తి 1940 సెప్టెంబర్ 11న ఉమ్మడి గోదావరి జిల్లా, అయినవిల్లి మండలం విలస గ్రామంలో జన్మించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన, ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మూడుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. 1990లో కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖలో సేవలు అందించారు. 1980-82 మధ్య కాలంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమ సంయుక్త కమిటీకి కన్వీనర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. 'దళిత వేదం' అనే పుస్తకాన్ని కూడా ఆయన రచించారు. గత కొన్నేళ్లుగా ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

# వేర్వేరు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

**66 మంది విద్యార్థులకు అస్వస్థత**
**వివిధ ఆస్పత్రుల్లో చికిత్స**

**హైదరాబాద్,డిసెంబరు13 (ఆర్ఎన్ఎ):**

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి, నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే ఆస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు. చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. అప్పుడు ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానకు తరలించినట్లు తెలిపారని వాపోయారు. తమ పిల్లలు అస్వస్థతకు గురైనా సమాచారం ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# మెస్సీకి 70 అడుగుల విగ్రహం

**కోల్‌కతా,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి గోట్ టూర్ ఆఫ్ ఇండియా ప్రారంభమైంది. కోల్‌కతాలో శనివారం ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అక్కడికి వెళ్లలేదు.తర్వాత సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ గంగూలీ, బంగాల్ సీఎం మమత బెనర్జీలను కలువనున్నాడు. ఆ తర్వాత హైదరాబాద్ బయలుదేరతాడు. తెల్లవారుజామున కోల్‌కతాకు చేరుకున్న మెస్సి వెంట ఇంటర్ మియామీ జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సువారెజ్ కూడా ఉన్నారు. 14ఏళ్ల తర్వాత భారత్‌కు వచ్చిన మెస్సిని చూడటానికి అభిమానులు వందల సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. అర్జెంటీనా జెండాలను పట్టుకొని మెస్సి, మెస్సి అంటూ నినాదాలు చేస్తూ ఘనస్వాగతం పలికారు.

# ఈవెంట్ మేనేజేర్‌లా రేవంత్ వ్యవహారం

**సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?**
**కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి**
**బండి పిఆర్‌వో పోస్టుపై ఈటెల ఆగ్రహం**




**హనుమకొండ,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

# ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం

**భారత్ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడులు**
**ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**అమరావతి,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు.పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్ధాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు.




విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... యువత తమ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్‌ను ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై అందరూ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# రెడ్ బుక్ పేరెత్తితేనే వణకిపోతున్నారు

**ఆనా సింహాలమన్నారు..నేడు గ్రామ సింహాల్లా మారారు**
**కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్**

**అమరావతి,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు.మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని ÷ర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. జగన్ సంతోషం కోసం మాజీ మంత్రి కొడాలి నాని గతంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఇప్పుడేమో రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజలాడిపోతున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో వైకాపా నేతల సంతకాల సేకరణ ఓ నాటకమని, 151 నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారారో సంతకాలు సేకరిస్తే మంచిదని చురకలంటించారు. వైకాపా హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చేశారని విమర్శించారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

**దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక**

**న్యూఢిల్లీ,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

**బ్రాహ్మణపల్లె సబ్‌స్టేషన్ ఆధునీకరణ**



**రాజంపేట,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించడమే తమ లక్ష్యమని అన్నమయ్య జిల్లా విద్యుత్తు శాఖ ఎస్.ఇ ఎం.సత్యరాజ్ కుమార్ తెలిపారు. విద్యుత్తు ఈ.ఈ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు గాను 220 కే.వి బ్రాహ్మణపల్లె సబ్ స్టేషన్ నందు ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రధానంగా ఇక్కడ మూడు ఆధునికీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని, 220 కే.వీ సింగిల్ జిబ్రా బజ్ ను ట్విన్ మౌజ్ బజ్ గా ఆధునీకరిస్తున్నా మన్నారు. అలాగే సి.కే పల్లి-రేణిగుంట 220 కేవీ వనరును లిలో చేసి రూపాంతరం చేయడం జరుగోతోందని తెలిపారు. అలాగే ఆకేపాడు మరియు వత్తలూరులో 33 కేవీ ఫీడర్లు నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. తద్వారా రాజంపేట మరియు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించేందుకు దోహదపడునున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్.ఈ సి.హెచ్ శ్రీరామచంద్రమూర్తి, ఈ.ఈ లు వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, చంద్రశేఖర్, డి.ఈ.ఈ లు అచ్యుత్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, గోవింద్, ఏ.ఈ.ఈ లు దినేష్ కుమార్, సురేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

**మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్**
**అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం**
**మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సిఎం రేవంత్**
**మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

**హైదరాబాద్,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మోరుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.

# ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు మెస్సీ

**ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రత్యేక అతిథులతో భేటీ**

**హైదరాబాద్,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా ప్రపంచ ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్ మెస్సీ శనివారం హైదరాబాద్‌కి చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన మెస్సీకి అభిమానులు, అధికారులు అపూర్వ స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా చారిత్రక ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్న మెస్సీ, అగశ్రేణి అతిథులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో మెస్సీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఫొటో సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని మెస్సీతో ముచ్చటించారు. ఇటువంటి చారిత్రక రాజప్రాసాదంలో ప్రపంచ క్రీడా దిగ్గజం అడుగుపెట్టడంతో నగరంలో సరికొత్త సందడి నెలకొంది. ప్యాలెస్ కార్యక్రమం అనంతరం, మెస్సీ నేరుగా ఉప్పల్ స్టేడియంకు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన హై-వోల్టేజ్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆయన పాల్గొన్నారు. మెస్సీని చూడటానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో స్టేడియం కిక్కిరిసిపోయింది. ముఖ్యంగా, 'జెర్సీ నంబర్ 10' ధరించిన అభిమానులు ఉప్పల్ స్టేడియాన్ని నీలి-తెలుపు రంగుల సంద్రంగా మార్చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కూడా పాల్గొని ఆటగాళ్లను, అభిమానులను ఉత్సాహరిచారు.

# సంక్రాంతి కానుకగా జనవరి12న మన శంకర వరప్రసాద్ గారు

**హైదరాబాద్,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

మన శంకర వరప్రసాద్ గారు చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ లను కలిపి ఒకే స్క్రీన్‌లో చూపించే అవకాశం తనకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకొంటోంది. ఈ సందర్భంగా శనివారం చిత్రం విడుదల తేదీని ప్రకటించారు. ఈ ఈవెంట్ పెట్టడానికి ప్రధాన కారణం మూవీ విడుదల తేదీని ప్రకటించడమేనని, నిర్మాత సాహు గారపాటి అన్నారు. చిరంజీవిని తాము 30 ఏళ్ల క్రితం ఎలా చూశామో, అలానే డ్యాన్స్ చేశారని, నిజంగా ఫ్యాన్స్‌కు ఇది ఒక ఫీస్ట్‌లాంటి సినిమా అని తెలిపారు.

# పవన్ కమిట్‌మెంట్‌తోనే త్వరగా ముగించాం

**ఉస్తాద్ భగత్‌సింగ్ మూవీపై దర్శకుడు హరీష్ శంకర్**

**హైదరాబాద్,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

'ఉస్తాద్ భగత్‌సింగ్' ఆలస్యానికి పవన్‌కల్యాణ్ కారణం కాదని, తన వల్లే సినిమా ఆలస్యమైందని దర్శకుడు హరీశ్ శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇందులో 'దేఖ్‌లేంగే సాలా.. చూసినాము చాలా' అంటూ సాగే లిరికల్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. ఆదిత్య కాలేజ్ విద్యార్థుల మధ్య విడుదల చేసిన ఈ పాటకు దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చగా, భాస్కరభట్ల సాహిత్యం అందించారు. విశాల్ ధడ్లానీ ఆలపించారు. ఈ సందర్భంగా జరిగిన ఈవెంట్‌లో హరీశ్ శంకర్ మాట్లాడారు. పవన్ కల్యాణ్‌తో సినిమా చేయడానికి పదేళ్లు పట్టింది. ఈ సినిమాపై చాలా రూమర్స్ ప్రచారం చేశారు. పవన్‌కల్యాణ్‌గారి వల్లే ఈ సినిమా లేటైందని చాలా మంది వార్తలు రాశారు. ఆయన వల్ల ఏ మాత్రం ఆలస్యమవలేదు. మొదట ఒక కాలేజ్ బ్యాక్ డ్రాప్‌లో లవ్‌స్టోరీ అనుకున్నాం. ఎక్కడకు వెళ్లినా 'అన్నా మరో గబ్బర్ సింగ్ ఎప్పుడు' అని అడగటం మొదలు పెట్టారు. దీంతో ఆ మూవీ మరీ క్లాస్ అవుతుందని అనిపించింది. ఆ ఆలోచన విరమించుకుని వేరే కథ చేద్దామనుకునే సమయంలో కరోనా వచ్చింది. అప్పుడు మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నా. ఆ తర్వాత ఒక రీమేక్ అనుకున్నాం. అది కూడా పక్కన పెట్టేశాం. అభిమానులు మెచ్చేలా సినిమా తీయాలని మా టీమ్‌తో కష్టపడి ఈ కథ అనుకున్నాం. అన్నీ సిద్ధం చేసుకుని, ఆసక్తికర కంటెంట్‌తో షూటింగ్‌కు వెళ్లే సరికి ఆలస్యమైంది. నిజం చెప్పాలంటే పవన్‌కల్యాణ్‌గారి వల్ల షూటింగ్ వేగంగా పూర్తయింది. మమ్మల్ని ఊపిరి తీసుకోనివ్వలేదన్నారు. ఉదయం మంత్రివర్గ మీటింగ్ వెళ్లి దాన్ని పూర్తి చేసుకుని, రాత్రి షూటింగ్‌కు హైదరాబాద్ వచ్చేవారు. మళ్లీ ఉదయం 3 గంటల వరకూ పనిచేసేవారు. కొన్నిసార్లు రోజుకు 20 గంటలు పనిచేశారు. పవన్‌కల్యాణ్ ప్రాణం పెట్టి పనిచేశారు. ప్రయత్నలోపం ఉండకూడదని పవన్ ఎప్పుడూ చెబుతుంటారు. అందుకే ఆయన ఇప్పుడు డిప్యూటీ సీఎం స్థాయిలో ఉన్నారు. అంకితభావంతో, ఫలితం ఆశించకుండా పనిచేస్తారు. డీఎస్పీ అనేది కేవలం మ్యూజిక్ డైరెక్టర్ మాత్రమే కాదు. అదొక ఎమోషన్. అసిస్టెంట్ దర్శకుడిగా ఉన్న వ్యక్తిని స్టార్ డైరెక్టర్ చేయగల సత్తా ఉన్న సంగీత దర్శకుడు. తన కష్టాన్ని కూడా మన ఖాతాలో వేసేస్తారు. ఈ పాట ఇంత గ్రాండ్‌గా రావడానికి కారణం మైత్రీ మూవీ మేకర్స్ కారణం. మా నిర్మాతలు విజయాలకు పొంగిపోలేదు. అపజయాలకు కుంగిపోలేదు. వాళ్లు స్థితప్రజ్ఞులు. మైత్రీ మూవీ మేకర్స్‌లో పనిచేయడం ఒక వరం. భాస్కర్ భట్ల చక్కటి సాహిత్యం అందించారు. వచ్చే ఏడాది వేసవిలో కలుద్దాం అని హరీశ్ శంకర్ అన్నారు.

# బైకును ఢీకొన్న వాహనం

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం**

**మెదక్,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట హైవేపై వెళ్తున్న బైక్ ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. చనిపోయిన వారి వివరాలు.. కూర్మ లింగయ్య (45), సాయవ్వ(40), సాయిలు (18), మానస(8). మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. రేపు (ఆదివారం) జరగబోయే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి తమ స్వగ్రానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు.

# వసూళ్లు మానుకోండి

**ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్ళు**
**హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం**

**హైదరాబాద్,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

## విశాఖపట్టణం అభివృద్ధిక పెద్దపీట

**9 జిల్లాలతో కలిపి ఎకనమిక్ జోన్ ఏర్పాటు**
**వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్**
**మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడి**

**విశాఖపట్టణం,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. అలాగే వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటక రంగానికి ఊపునివ్వడంతో పాటు, విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాలను కలుపుకుని విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ ఎకనామిక్ రీజియన్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించి, అభివృద్ధి అవకాశాలపై సమీక్ష చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమైన మంత్రులతో కలిసి ప్రత్యేక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, దశలవారీగా అమలు చేయనున్నట్లు మంత్రి డోల బాల వీరంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.

## హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

**ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే**
**ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

**పోలీసుల మార్గదర్శకాలు జారీ**

**హైదరాబాద్,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు, ÷ర్‌వర్స్‌కు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

## వేములవాడలో నకిలీ నోటు కలకలం

**మహిళా సంఘం సభ్యులకు చేరిన నోటు**

**రాజన్నసిరిసిల్ల,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని పొదుపు మహిళా సంఘాల్లో నకిలీ నోటు కలకలం సృష్టించింది. బ్యాంకు నుంచి వడ్డీ లేని రుణాలు పొందిన మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను ప్రతి నెల చెల్లించాల్సి ఉంటుంది. అయితే నగదు చెల్లించే క్రమంలో సభ్యుల నుంచి వస్తున్న 500 రూపాయల నోట్ల వ్యవహారం ప్రస్తుతం మహిళా సంఘాల ప్రతినిధులకు భయాందోళన గురిచేస్తోంది. వేములవాడ పట్టణంలోని ఓ మహిళా పొదుపు సంఘానికి చెందిన సభ్యులు సంబంధిత టీం లీడర్ కు నగదు అప్పగించారు. సంఘం సభ్యుల నుంచి అందిన మొత్తం నగదును శుక్రవారం బ్యాంకు వద్దకు వెళ్లి ఖాతాలో జమ చేసేందుకు వెళ్లగా నకిలీ నోటు వ్యవహారం వెలుగు చూసింది. అయితే 500 రూపాయల నకిలీ నోట్ రావడంతో ఒక్కసారిగా సభ్యురాలు ఆందోళన గురైంది. గతంలోనూ ఇప్పటికే రెండుసార్లు నకిలీ నోటు రాగా తనకు మూడోసారి కూడా అదే నకిలీ నోట్ రావడంతో సభ్యురాలు సభ్యుల నుంచి నగదు సేకరించేందుకు భయాందోళన గురవుతున్నారు. ఇకపై ప్రతినెలా చెల్లించాల్సిన నగదును నేరుగా ఒకరోజు మాత్రమే ఇవ్వాలని అది కూడా, బ్యాంకు సమయం ఉన్నప్పుడే ఇవ్వాలని సంఘంలోని మహిళలకు సూచించినట్టు తెలిసింది. వేములవాడ పట్టణంలోని మహిళా పొదుపు సంఘాలలో నకిలీ నోట్ల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

## జాతీయ విద్యా విధానం -2020కు వ్యతిరేకంగా ఉద్యమం

**ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి**

**తిరుపతి,డిసెంబరు13 (జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020కు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి తెలిపారు. తిరుపతిలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధానం ద్వారా దేశంలోని విద్యా వ్యవస్థను 'వ్యాపారీకరణ, కేంద్రీకరణ, మతీకరణ' చేయాలని ప్రయత్నిస్తున్నదన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన విద్యార్థి నేతలు, గత కొన్ని సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా దాదాపు 89 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయని పేర్కొన్నారు. గత నాలుగేళ్లలో 65 లక్షలకు పైగా విద్యార్థులు చదువులు మానేశారని, ఇది ప్రైవేటు విద్యకు ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేయడం వల్లే జరిగిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే 12 వేలకుపైగా పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని, ఒకే ఉపాధ్యాయుడు అన్ని తరగతులు, అన్ని విషయాలు బోధించాల్సి రావడం వల్ల పేద, అణగారిన వర్గాల పిల్లల విద్యా నాణ్యత తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను క్రమంగా 'విచ్ఛిన్నం' చేస్తోందని ఆరోపించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల కోతలతో విద్యను డబ్బు ఉన్నవారికే పరిమితం చేస్తున్నారన్నారు. దీంతో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆర్థిక భారాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటీవలి కార్మిక చట్టాల మార్పులను కూడా వారు విమర్శించారు. ఇవి కార్మికులు, యువత, విద్యార్థులపై దాడిగా మారాయని, సాధారణ ప్రజల సంక్షేమంపై కేంద్రానికి నిజమైన నిబద్ధత లేదని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల్లో మార్పుల పేరుతో చరిత్రను 'వక్రీకరించే' ప్రయత్నాలు జరుగుతున్నాయని సమావేశం తీవ్రంగా ఖండించిందన్నారు. భగత్‌సింగ్, డా. బీఆర్ అంబేడ్కర్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల పాఠాలను తొలగించి, వి.డి. సావర్కర్ వంటి వారిని జాతీయ నాయకులుగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. అలాగే హిందుత్వ భావజాలం, అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాల్లోకి తీసుకువచ్చి శాస్త్రీయ దక్పథం, లౌకిక విలువలను దెబ్బతీస్తున్నారన్నారు. ఎన్ఈపీ-2020ను వారు 'జాతీయ బహిష్కరణ విధానం'గా అభివర్ణిస్తూ, దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా, జాతీయ స్థాయిలో ఉద్యమాలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఈ సమావేశం రాష్ట్రం మొత్తంలోనే కాక దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పోరాటాలకు నూతన ఉత్సాహాన్ని ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య హక్కుగా కొనసాగాలే తప్ప ఆదాయంపై ఆధారపడి ఉండే ప్రత్యేక హక్కుగా మారకూడదని వారు స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు ఐక్య ఉద్యమానికి రావాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మొదటిరోజు తిరుపతి నగరంలో ఉత్సాహంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో కోటను ప్రభుత్వం తీసుకొస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని మహాసభ తీర్మానించిందని తెలిపారు. 8000 కోట్ల బకాయిలకు చేరిన ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని కూడా పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, కార్యదర్శి భగత్ రవి పాల్గొన్నారు.

## భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య

**భూపాలపల్లిలో దారుణ ఘటన**

**జయశంకర్ భూపాలపల్లి,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (50) తన భార్య సంధ్య (42)ను తాడుతో ఉరి బిగించి హత్య చేశాడు. అనంతరం అతను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు రామాచారి ఒక వీడియోను రికార్డు చేశాడు. తన భార్య, కూతురు వేధింపులు తట్టుకోలేకే ఈ దారుణానికి పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. ఆ వీడియోను తన ఫోన్‌లో స్టేటస్‌గా ఉంచినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రామాచారికి ఇది రెండో వివాహం. మొదటి భార్య మరణించడంతో సంధ్యను వివాహం చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చమురు ట్యాంకర్‌ను సీజ్ చేసిన ఇరాన్



**న్యూఢిల్లీ,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. అందులో భారతీయులతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారని, అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారని ఇరాన్ మీడియా వెల్లడించింది. గల్ఫ్‌లో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కాగా వెనెజువెలా తీరంలో రెండు రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసింది. నౌక కెప్టెన్ వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అగ్రరాజ్యం అడ్డుకుంది. వెనెజువెలా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ నౌకను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్?లో వెళ్లి షిప్?పై దిగారు. ఆయుధాలతో షిప్ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది. ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయని అన్నారు. అది జరిగిన రెండు రోజులకే ఇరాన్ ఈ నౌకను సీజ్ చేసింది. ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మ్యూజ్ జలసంధి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20 శాతం హర్మ్యూజ్ ద్వారానే రవాణా అవుతోంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల బారెళ్ల చమురు వివిధ దేశాలకు వెళ్తుంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది.

## సెల్ టవర్ ఎక్కి సర్పంచ్ అభ్యర్థి నిరసన

**ఖమ్మం,డిసెంబర్13(జై భీమ్ న్యూస్):**

తొలి విడత పల్లె పోరులో లెక్క తేలింది. గ్రామాల్లో హైఓల్టేజ్ క్రియేట్ చేసిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు మెజారిటీ గ్రామాల్లో విజయకేతనం ఎగురవేశారు. గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అనుచరులు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అయితే ఖమ్మం జిల్లాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి భర్త ఓటమి జీరి?ంచుకోలేక పోతున్నాడు. ఊరి కోసం ఏ పని ఉన్నా చేశాను.. ఆపద వస్తే ముందు ఉన్నాను. ఎంతో ఖర్చు చేశాను.. చివరకు సర్పంచ్ ఎన్నికల్లో ఓడించారు.. న్యాయం చేయాలంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. కొన్ని గంటల పాటు హైడ్రామా.. ఉత్కంఠ మధ్య చివరకు ఆందోళన విరమించాడు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం హర్యా తండాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ రంగా భార్య పోటీ చేసింది. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ స్వాతి గెలుపొందింది. అయితే తాను గ్రామంలో సేవ చేస్తున్నా.. డబ్బులు ఖర్చు పెట్టినా గెలవలేదనీ, రిగ్గింగ్, అక్రమాలు చేసి తనను ఓడించారని.. న్యాయం చేయాలని కోరుతూ రంగా గ్రామంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. దాదాపు ఆరు గంటల పాటు టవర్‌పైనే ఉండటంతో పోలీసులు, ఫైర్ సిబ్బందితో చేరుకుని మాట్లాడే ప్రయత్నం చేసినా ససేమేరా అన్నాడు. చివరకు విచారణ జరిపేందుకు ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమించిన రంగా సెల్ టవర్ దిగి వచ్చాడు. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ ల్యాండ్ విషయంలో ఇలాగే సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడని స్థానికులు అంటున్నారు. న్యాయం చేయకపోతే మళ్ళీ సెల్ టవర్ ఎక్కుతానని మాలోత్ రంగా హెచ్చరించాడు.



## ఓటీటీకి 'రాజు వెడ్స్ రాంబాయి'

ఈ మధ్య కాలంలో చిన్న సినిమాగా వచ్చి పెద్ద హిట్ అందుకున్న సినిమాలలో 'రాజు వెడ్స్ రాంబాయి' ఒకటిగా కనిపిస్తుంది. ఇది గ్రామీణ నేపథ్యంతో కూడిన ప్రేమకథ. సాయిలు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అఖిల్ రాజ్ - తేజస్వి రావు ప్రధానమైన పాత్రలను పోషించారు. సురేశ్ బొబ్బిలి అందించిన బాణీలు పాప్యులర్ కావడంతో, ఈ సినిమాకి అందరిలో ఆసక్తి పెరుగుతూ వచ్చింది. దాంతో ఈ సినిమా నవంబర్ 21వ తేదీన విడుదలై, మంచి ఓపెనింగ్స్ తో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టింది. ఇక ఈ సినిమాతో కథానాయికగా పరిచయమైన తేజస్వీ రావు, యూత్ నుంచి మంచి మార్కులు కొట్టేసింది. ఆమె నవ్వుకు .. నటనకు చాలామంది అభిమానులుగా మారిపోయారు. అందునా ఇది లవ్ స్టోరీ కావడంతో యూత్ అంతా థియేటర్స్ లో సందడి చేశారు. ఫలితంగా ఈ సినిమా భారీ విజయాన్ని సాధించిన సినిమాల జాబితాలో చేరిపోయింది. అలాంటి ఈ సినిమా, ఈ నెల 19వ తేదీ నుంచి 'ఈటీవీ విన్'లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే, రాజు పేదింటి కుర్రాడు. అతను అదే గ్రామానికి చెందిన రాంబాయిని ప్రేమిస్తాడు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్న యువకుడితో తన కూతురు పెళ్లి జరిపించాలనే ఉద్దేశంతో ఆమె తండ్రి ఉంటాడు. అయితే రాంబాయిని గర్భవతిని చేస్తే, తనతోనే ఆమె పెళ్లి జరిపిస్తారని భావించిన రాజు, అలాగే చేస్తాడు. ఫలితంగా చోటుచేసుకునే పరిణామాలు ఎలాంటివి? అనేది కథ.

## చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు' వచ్చేది అప్పుడే!




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'మన శంకర వరప్రసాద్ గారు'. ఈ చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను చిత్రబృందం ప్రకటించింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మేకర్స్ ఈ విషయాన్ని తెలిపారు. ఈ సినిమాలో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేశ్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సందర్భంగా దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. "చిరంజీవి, వెంకటేశ్ వంటి ఇద్దరు అగ్ర హీరోలను ఒకే ఫ్రేమ్‌లో డైరెక్ట్ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆనందం వ్యక్తం చేశారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. "ఈ సినిమా ఫ్యాన్స్‌కు కచ్చితంగా ఒక పండగలా ఉంటుంది. 30 ఏళ్ల క్రితం చిరంజీవి గారు ఎలా డ్యాన్స్ చేశారో, మళ్లీ అదే ఎనర్జీ ఈ సినిమాలో చూపించారు" అని అన్నారు. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. సంక్రాంతి సీజన్‌లో పోటీ ఉన్నప్పటికీ, సోమవారం (జనవరి 12) విడుదల కానుండటంతో లాంగ్ వీకెండ్ కలెక్షన్లకు కలిసొస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్

కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్న సూపర్ స్టార్

ఈరోజు ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో ప్రత్యేక పూజలు

రంగనాయక మండపంలో వేదాశీర్వచనం అందించిన పండితులు

రజనీ కుటుంబానికి శ్రీవారి తీర్థప్రసాదాలు

అందజేసిన అధికారులు

ప్రముఖ సినీ నటుడు, సూపర్ స్టార్ రజనీకాంత్ ఈరోజు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు విచ్చేసిన ఆయన, ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయక మండపానికి చేరుకున్న రజనీకాంత్ కుటుంబానికి వేద పండితులు వేదాశీర్వచనాలు అందించారు. టీటీడీ అధికారులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. రజనీకాంత్ రాకతో ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది.



## అనుకున్న సమయానికే ప్రభాస్ 'రాజా సాబ్'

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'రాజా సాబ్' సినిమా విడుదల తేదీపై గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ చిత్రం వాయిదా పడుతుందంటూ వస్తున్న ఊహాగానాలకు చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఫుల్‌స్టాప్ పెట్టింది. ముందుగా ప్రకటించినట్లే జనవరి 9న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు స్పష్టం చేసింది. ప్రభాస్, మారుతి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, ప్రభాస్ ఇతర పాన్-ఇండియా ప్రాజెక్టులైన 'సలార్', 'కల్కి' చిత్రాల వల్ల 'రాజా సాబ్' షూటింగ్, విడుదల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. దీంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది. ఇటీవల జనవరి 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించినా, సంక్రాంతికి పోటీ ఎక్కువగా ఉండటంతో మళ్లీ వాయిదా పడే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో, 'మౌగ్లీ' సినిమా సక్సెస్ మీట్‌లో పాల్గొన్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రతినిధులు 'రాజా సాబ్' విడుదల తేదీపై అధికారికంగా స్పష్టత ఇచ్చారు. ఎలాంటి మార్పులూ లేకుండా అనుకున్న తేదీకే సినిమా వస్తుందని ధృవీకరించారు. ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానుల్లో నెలకొన్న ఆందోళన తొలగిపోయింది. విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజా ప్రకటనతో, 'రాజా సాబ్' సంక్రాంతికి ముందే సందడి చేయడం ఖాయమైంది.

## వచ్చేసింది 'ఉస్తాద్..' ఫస్ట్ సింగిల్...

### 'దేఖ్ లేంగే సాలా' అంటున్న పవన్ కల్యాణ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మాస్ డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తొలి పాట విడుదలైంది. 'దేఖ్ లేంగే సాలా' అంటూ సాగే ఈ పవర్‌ఫుల్ పాట లిరికల్ వీడియోను చిత్రబృందం శనివారం సాయంత్రం విడుదల చేసింది. ఈ పాట విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ స్వరపరిచిన ఈ పాటకు ప్రముఖ గేయరచయిత భాస్కరభట్ల సాహిత్యం అందించారు. బాలీవుడ్ గాయకుడు విశాల్ దద్లానీ, హరిప్రియ తమ గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. శ్రోతల్లో ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి నింపేలా ఈ పాటను తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో మంచి వ్యూస్‌తో దూసుకుపోతోంది. ఈ పాట విడుదలకు ముందు చిత్రబృందం ఒక వినూత్న ప్రచారానికి తెరలేపింది. తెలుగు సినిమాలో తొలిసారిగా లక్ష మంది అభిమానులతో పాట లిరిక్ షీట్‌ను విడుదల చేయించింది. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వెబ్‌సైట్‌లో అభిమానులు పాల్గొని, ఈ లిరిక్ షీట్‌ను ఆవిష్కరించారు. అనుకున్న సమయం కంటే వేగంగా లక్ష ఎంట్రీలు రావడంతో మేకర్స్ సంతోషం వ్యక్తం చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. అయనాంకా బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ బాధ్యతలు చూస్తున్నారు. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.

